# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.**<u>22.05.2025</u>**.

**<u>మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడు అరెస్ట్</u>**

ది **<u>15. 5. 2025</u>**వ తేదీ తెల్లవారుజాము సమయంలో మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కాలనీ లో హత్య జరిగిందని రాబడిన సమాచారం మేరకు వెంటనే మాచవరం సిఐ గారు వారి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని నేర స్థలాన్ని పరిశీలించి ఆధారాలను సేకరించడం జరిగింది. అనంతరం క్రైమ్ నెంబర్ **<u>183/2025</u>** u/s 103(1) BNS గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్వీ రాజశేఖర్ బాబు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈస్ట్ ఇన్ ఛార్జ్ డిసిపి శ్రీమతి కేజీవి సరిత ఐపీఎస్ గారి సూచనలతో సెంట్రల్ ఏసిపి కే దామోదర్ రావు గారి పర్యవేక్షణలో మాచవరం సిఐ సిహెచ్ ప్రకాష్ గారు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితుడి కదలికలపై పటిష్టమైన గా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ రోజు సదరు ప్రత్యేక బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు మాచవరం ఇన్స్పెక్టర్ ప్రకాష్ గారు వారి సిబ్బందితో కలిసి కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని వారది వద్ద అనుమానిత వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేయడం జరిగింది.

**నింధితుని వివరాలు**

శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం ముంద్రాయవలస గ్రామానికి చెందిన బుడ్డా మల్లేశు @ మల్లి (26 సం)

వివరాల్లోకి వెళితే ....

నిండితుడైన బుడ్డా మల్లేష్ కు సుమరు 10 సంవత్సరాల క్రితం హతుడు శ్రీకాకుళం జిల్లా పలాస గ్రామానికి చెందిన లక్ష్మణ హైద్రాబాద్ లో సెంట్రింగ్ పనులు చేస్తున్న సమయంలో పరిచయమై స్నేహంగా ఉండేవారు. కొద్ది రోజులకు మల్లేష్ తన సొంత ఊరు వెళ్లిపోయినాడు, సుమరు రెండు నెలల క్రితం విజయవాడ పోరంకి లో సెంట్రింగ్ పనికి వచ్చిన సమయంలో పాత స్నేహితుడైన లక్ష్మణ కలిసినాడు, ఈ క్రమంలో ఇద్దరు విజయవాడ విజయనగర్ కాలనిలో లక్ష్మణ ఇంటిలోనే ఉంటూ ఇద్దరూ కలిసి పనులకు వెళుతుండే వారు, ఈ క్రమంలో లక్ష్మణ మల్లేష్ ను డబ్బులు ఇవ్వడం లేదని పక్కనుండే పని వారి దగ్గర అవమానకరంగా మాట్లాడాడని, అందరిలో చులకన చేసి మాట్లాడుతున్నాడని రాత్రి సమయంలో ఇంటిలో ఇద్దరు గొడవ పడినారు.అప్పుడు కింద ఉండే వారు అరిచి ఏదైనా ఉంటే ఉదయం చూసుకోండి అని సర్ది చెప్పగా ఇద్దరు

పడుకున్నారు.ఈ సమయంలో మల్లేష్ ఏవిధంగానైనా  నలుగురిలో నన్ను హేళన చేసిన లక్ష్మణను చంపేయాలని అనుకుని పడుకున్న లక్ష్మణ పై బయట ఉన్న గడ్డకట్టిన సిమెంట్ దిమ్మ తలమీద వేసి చంపి అక్కడ నుండి నర్సాపురం పారిపోయినాడు.

నర్సాపురం లో ఉంటే పోలీసులు పట్టుకుంటారు అనే భయంతో హైద్రాబాద్ వెళ్ళిపోదాం నరసాపురంలో లారీ ఎక్కి విజయవాడ వారది వద్ద దిగి హైదరాబాద్ వెళ్లడానికి బస్టాండ్ కి వెళ్ళు సమయంలో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగింది.

★★★